గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును.

సం॥ చందా రూ ౬ 102571 మే 18 వ తేది 1936 సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ } త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. { సంచిక ౩

శా. శ. ౧౮౫౮ శ్రీ ధాత సం॥ వైశాఖ బ ౧౩ సోమవారము. ౧౩ తీరు ౧౩౪౫ ఫ.

కీర్తిశేషులైన డాక్టరు అన్సారి గారు

డాక్టర్ అన్సారిగారి మరణముచే, భారతమాత తనకు క్లిష్ట సమయమందు నమ్మికొని యుండదగిన ఒక గొప్ప పుత్రుని గోల్పోయినది. వీరి సంపూర్ణ నామము ముఖ్తార్ అహమద్ అన్సారి. వీరు క్రీస్తుశకపు ౧౮౮౦ వ సంవత్సరమందు సంయుక్త రాష్ట్రమందలి గాజిపూరు పట్టణములో పుట్టిరి. మొదట అలహాబాదులో మూని సెంట్రల్ కాలేజిలోను, పిమ్మట మ. ఘ. వ. నిజాంగారి రాష్ట్రమునకు ప్రధాన నగరమగు హైదరాబాదులోని నైజాం కాలేజిలోను విద్య నేర్చిరి. ౧౯౦౦ సం॥ములో పట్టభద్రులై, వారు ఉన్నతవిద్యకై విదేశములకు పోయిరి. ౧౯౦౧ సం॥లో ఎడింబరో విశ్వవిద్యాలయములో చేరి వైద్య విద్యయందు గొప్ప ప్రకాశమును బొంది, యం. బి. సి. యం., యం. ఆర్. సి. పి., (ఇంగ్లండు) మరియు యల్. ఆర్. సి. పి., (లండన్)—డిగ్రీలను పొందిరి. వీరి వైద్యవిద్యాప్రావీణ్యమును మెచ్చుకొని, వీరిని ౧౯౦౫ లో లండనులోని చారింగ్ క్రాస్ హాస్పిటలు హౌస్ సర్జనుగ జేసిరి. తర్వాత వీరు లండనులోని లాక్ హాస్పిటలుయొక్క రెసిడెంట్ ఆఫీసరుగను, లండనులోని హాస్పిటల్ యొక్క క్లినికల్ హెడ్‌గను పనిచేసిరి. బహుశా బ్రిటిషు దేశములో ఇంత గొప్ప పదవుల నను భవించిన భారతీయుడు వీరొక్కరే. వీరు యూరపులోనుండి "మెడిసన్," మరియు "మాస్టర్ ఆఫ్ సర్జరీ" అను బిరుదములను ఎడింబరో విశ్వవిద్యాలయమునుండి పొంది, వారు హిందూదేశమునకు మరలివచ్చిరి.

దేశీయోద్యమ సేవ.

దేశమునకు వచ్చిరో లేదో, వారు వెంటనే దేశసేవోద్యమమందు దూకిరి. ౧౯౧౨-౧౩ వ సం॥ములో వారు మౌలానా మహమ్మదాలీగారితో కలిసి తురుష్క దేశమునకు పోవుటకై అఖిలభారత వైద్య ప్రచారకసంఘమును (ఆల్ ఇండియా మెడికల్ మిషనును) ఏర్పరచిరి. డాక్టరు అన్సారిగారి నాయకత్వమున ఈమిషను జీవరక్షావిషయమున ఎంతో విలువగలపని చేసెను. తుర్కీనుంచి మరలివచ్చిన తరువాత ౧౯౧౮-౧౯ వ సం॥రములలో అనీబీసెంటమ్మచే లేవదీయబడిన హోంరూలు ఆందోళనోద్యమమందు ముందున వచ్చిపనిచేసిరి. ౧౯౨౦ సం॥లో వారు "ఆల్ ఇండియా ముస్లింలీగు" అను ముసల్మాను సంఘమునకు అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. ౧౯౨౨ లో గయా ఖిలాఫతు కాన్ఫరెన్సుకు అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. ౧౯౨౦-౨౨ సం॥రములలో వారు ఖిలాఫత్ ఉద్యమమునకును సత్యాగ్రహోద్యమమునకును సంబంధించిన గొప్పనాయకులలో నొకరు.

రాజకీయరంగ సూత్రధారి.

౧౯౨౭ లో డాక్టరు అన్సారిగారి భారతదేశీయులు మదరాసులో జరిగిన ౪౨ వ కాంగ్రెసు మహాసభకు అధ్యక్షునిగ నెన్నుకొనిరి. ౧౯౨౮ లో వారు కలకత్తాలో జరిగిన సర్వపక్ష మహాసభ (ఆల్ పార్టీస్ కాన్ఫరెన్సు)కు అధ్యక్షులైరి. ౧౯౩౦ లో ప్రారంభించబడిన శాసనోల్లంఘనోద్యమమందును అన్సారిగారు పరిపూర్ణభక్తితో చేరి ఆ సంవత్సరములో నొకసారియు, ౧౯౩౨ లో నొకసారియు జైల్లులో వేయబడి శిక్షల ననుభవించిరి. శాసనోల్లంఘనోద్యమము ప్రభుత్వమువారిచే అణచివేయబడుటయు, మహాత్ముడు అట్టి పరిస్థితులలో శాసనోల్లంఘనోద్యమమును ఉపసంహరించుటయు జరిగినతర్వాత దేశీయులలో నిస్పృహ, నిర్వీర్యత్వము ఏర్పడుచు స్తబ్దస్థితిలోనుండెను. ఈ చెడులక్షణములకు దేశీయుల హృదయములు గురికాకుండ చేయవలెనను తలంపుతో కాంగ్రెసు నాయకులు కొందరు మార్గముల నాలోచించసాగిరి. ఫలితముగను ౧౯౩౪ మార్చి ౩౧ వ తేదినాడు ఢిల్లీలో అన్సారిగారి అధ్యక్షతక్రింద సమావేశమై కాంగ్రెసు శాసనసభలలో చేరి పనిచేయుటకు తీర్మానించి ఆల్ ఇండియా పార్లమెంటరీ పార్టీని పునరుద్ధరించుటకు తీర్మానించిరి. ఈపార్లమెంటరీ సంస్థ యేర్పడువరకు అన్సారిగారు శ్రద్ధవహించి, అపద్ధతిని గాంధిగారికిని, ఇతర కాంగ్రెసు నాయకులకును, స్థాయిసంఘమునకును, పిమ్మట బొంబాయిలో కాంగ్రెసు మహాసభకును ఒప్పింపజేసిరి. మొదట వారు అధ్యక్షులుగ నుండిరి కాని వారి ఆరోగ్యము బాగులేనందువలన వారు కార్యకారిణీ సంఘ సభ్యత్వమునకేగాక పార్లమెంటరీసంస్థయొక్క అధ్యక్షతనుండియు విరమించుకొనిరి కానీ ఈపార్లమెంటరీ విధానమునకు ప్రతికూలపక్షమువారలు పలువురు కాంగ్రెసునాయకులుండుటచే వారుబాధ్యత వదలుకొన్నను శ్రద్ధవదలలేదు

కాంగ్రెసువారు ప్రస్తుత పరిస్థితులలో మంత్రిపదవులనుగూడ స్వీకరించవలెననియే అన్సారిగారి అభిప్రాయము ఈమంత్రిపదవులను చేపట్టి బ్రిటిషుప్రభుత్వాధికారులచెంతచేరి దేశమును స్వాతంత్ర్య తృష్ణ అణచుచేయకుండునట్లు జాగ్రత్తచేయుచుండదగునని వీరిమతము మంత్రిపదవిస్వీకరణలో కాంగ్రెసువారలు దురాశాపరులై చెడుదురని కాంగ్రెసు సామ్యవాదులయొక్కయు, కాంగ్రెసు సనాతనులయొక్కయు, మరియు ఈ రెండుమతములకును ఒక తీవ్రమైన సంఘర్షణ జరుగుచుండెను. ఈసంఘర్షణలో తనమతమునకు వ్యతిరేకముగా కాంగ్రెసువారెట్టి తీర్మానము గావించబడకుండునట్లు, కాంగ్రెసు కార్యకారిణీ సంఘమునందును, తర్వాత మదరాసులో గతసంవత్సరము జరిగిన కాంగ్రెసు స్థాయిసంఘ సమావేశమందును తర్వాత మొన్ననే జవహర్లాలుగారి అధ్యక్షతక్రింద జరిగిన లక్నో కాంగ్రెసునందును అన్సారిగారు స్వయముగావచ్చి, ప్రచారముచేసి విజయము గాంచియుండుట, అన్సారిగారియెడ కాంగ్రెసువాదులకుగల గౌరవమునకు ప్రజల నిదర్శనము. ఇదేమతము సత్యమూర్తిబోటివారిచే ప్రచారము చేయబడినను, ఎప్పుడో అది అణగద్రొక్కబడియుండెడిది.

డాక్టరు అన్సారిగారి మతమే ప్రస్తుతస్థితిలో దేశమునకు పట్టినపక్షవాతమునకు తగినమందని గతసంవత్సరము అసెంబ్లీలో కాంగ్రెసువారు చేసిన పనులచే దేశమందు కలిగినఫలితమే నిదర్శనము. కాని కాంగ్రెసుమహాసభ యిప్పటికిని అన్సారిగారి మతమును సంపూర్ణముగ నామోదించలేదు. ఇట్టిస్థితిలో అన్సారిగారి మరణము దేశమాతకెంతో గొప్పనష్టమని చెప్పకతప్పదు. తీక్ష్ణమైన మందియ్యవలెనని చెప్పి ఇకరులు ఈపక్షవాతరోగిని చంపివేయుచుండియుందురుగాక!

డాక్టరు అన్సారిగారు ౧౯౩౫ ఏప్రిలులో అనారోగ్యముచే రాజకీయమునుండి వదలుకొని, ౧౯౨౦ లో తాము స్థాపించియుండిన జమియా మిల్లియా ఇస్లామియా [జాతీయ ముసల్మాను విద్యాలయము] విషయమై ఎక్కువ శ్రద్ధ తీసికొనుచుండిరి. చనిపోవునప్పటికి వారు దాని ఛాన్సెలరుగ నుండిరి.

వైద్య పరిశోధన

అన్సారిగారు వైద్యశాస్త్రమందు కొంత పరిశోధనగూడ చేసిరి. ఆపరిశోధన ఫలితముగా వారు ఇప్పటికిమూడుమాసములక్రింద "మానవునిలో క్రొత్తఉత్సాహము" అను ఒక పుస్తకమును వ్రాసియుండిరి. ఈ విషయములో ఇది చాల విలువగల పుస్తకమని దేశమందును, విదేశమందు నఅనేకులు మెప్పువడసినది.

ఢిల్లీలో నివాసమున్నవారును, ప్రఖ్యాత భిషగ్వరుడును, కాంగ్రెసు మహానాయకుడును అగు డాక్టర్ ముఖ్తార్ అహమ్మద్ అన్సారిగారు ఈ మే నెల ౭ వ తేది శుక్రవారమునాడు డెరాడూనుకుపోయి, అక్కడినుండి రాంపూరు నవాబుగారిని చూచివచ్చుటకై శనివారము నాడు మసూరీకిపోయిరి మసూరీలో ఖాయిలీకు లేకుండ శ్రమపడి, అరాత్రి తిరిగి ఢిల్లీకిపోవుటకై బయలుదేరిరి.

రైలుబండి ప్రయాణము చేయుచుండెను. అర్ధరాత్రివేళ వారికి గుండెలోనొప్పిగానుండ, సేవకుని పిలిచి, మందియ్యుమనిరి. సేవకుడు మందు పోసివచ్చెను. ఇట్లు మందు రాచినతర్వాత అన్సారిగారు హీనస్వరముతో, తాము బ్రతుకగోరుచున్నను మరణమే వచ్చుచున్నదనిరి. ఒక గంటయైన తర్వాత ౧-౨౫గంటలకు వారి ఆత్మ శరీరమును వీడెను. అప్పటికి రైలు హైమ్పూర్ స్టేషను సమీపించి యుండెను. సేవకులాము సదాపు ౩గంటలకు రైల్వే అధికారులు వెలి పోనుద్వారా జరుగుభవాన్ను ఢిల్లీలో అన్సారిగారి కుటుంబమునకు తెలిపిరి.

ఇటీవల ౯-౧౦ నెలల నుండియు, ఇంకను చెప్పవలెననిన గత శాసనోల్లంఘనమందు కారాగారమందు శిక్షననుభవించి విడుదల చెంది వచ్చినప్పటినుండియు, అన్సారిగారికి సంపూర్ణ స్వాస్థ్యము లేదు. గత ౯ నెలలనుండియు వారు రాజకీయములలో పనిచేయలేనంతటి అస్వాస్థ్యమేర్పడి, వారు కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చియుండిరి. అయినను వారు లక్నో కాంగ్రెసుకు మంత్రిపదవిస్వీకరణకు ప్రతికూలమైన తీర్మానము అమోదించబడకుండ చూచుటకై పోయియుండిరి. అక్కడినుండి తిరిగివచ్చినతర్వాత చాల నీరసముగనున్నట్లు చెప్పుచుండిరి. రక్తపుపోటుగూడ హెచ్చుగానుండెను. మేనెల ౭ వ తేదినాడే వారికి గాంధిమహాత్ముని వద్దనుండి ఒక తంతివార్త వచ్చియుండెను. వార్ధానుండి మహాత్మ డాక్టరుగారిని అన్సారిగారివద్దకు చికిత్సకై పంపెను. అతని మరివ్వక్కము కాబోలు, పాపము, అన్సారిగారు రోగిని చూడకమునుండే కీర్తిశేషులైరి.

అన్సారిగారిమరణవార్త నాంటికి తెలిసిన కొన్ని నిమిషములలోనే ఢిల్లీనగరమంతటను వ్యాపించెను. ఉదయము వెలువడిన పత్రికలన్నియు అవార్తను నల్లటిబార్డరుతో ప్రకటించెను.

మే ౧౧ వ తేది ఉదయము ౭ గం. ౧౧ ని. లకు శవము అనేకులతో ఢిల్లీకి చేర్చబడెను. సర్ అబ్దుల్ రహిమాన్, డాక్టర్ జకీర్‌హుసేను, దేశబంధుగుప్త, దేవదాస్ గాంధి, అసఫలీ మున్నగువారు అనేకులు స్టేషనుకువచ్చి శవమును దార్యాగంజిలోనుండు అన్సారిగారి భవనమునకు తీసికొనిపోయిరి. శవము రైలు స్టేషనునుండి అన్సారిగారి "దార-యస్-సలాం" భవనమునకు ఒక పేటికలో తీసికొనిరాబడెను. అచట బంధువులు, మిత్రులు, అభిమానులు పలువురు కడపటిదర్శనముకై చేరి. కీర్తిశేషునిఆత్మకై భగవనునిపై ప్రార్థనలు చేయబడుచున్నప్పుడు ఆ దృశ్యము కరుణామయముగా నుండెను. అచట తామసరు అనేకులుకూడి కీర్తిశేషునికి తమ నమస్కారములను దెల్పిరి. ౧౦౹గం॥కు శవమును వేయుమందికిపయిగా జనులును, ౪౦ కారులును బస్సులును వెనుకరా ఒకలారీలో జామామసీదుకు తీసికొనిపోయిరి. శవమును వీధులలో ఊరేగించవలెనని కాంగ్రెసు నాయకులును, ఇతరపౌరులును కోరినను, ఎండవేడిమి దుర్భరముగనుండుటచే, ఊరేగింపు మానుకొనిరి. అంతట కాంగ్రెసు పతాకలతోను, నల్లజెండాలతోను కప్పబడియుండిన శవమును జమియా మిల్లియా [మహమ్మదీయ జాతీయ విశ్వవిద్యాలయ భవనమునకు] మోటారులారీలో తీసికొనిపోయి, అచట సుమారు ౨ గం. ౪౫ ని. లకు ఖననసంస్కారము చేసిరి. జమియా మిల్లియా అన్సారిగారిచే స్థాపితమై, వారికోరికకు అనుగుణముగ పోషించబడి, వారి క్షేమపాత్రమైన దిశావున వారి కోశకము అవిశ్వవిద్యాలయము

౭ వ పేజి చూడుము.

ద్ర...
...ప్రశ్నసునియు
...మే వ్రాయుచుండి
...పలువురు పలువిషయముల నిర్ణయించిరిగాన శ్రో
తసాహిత్యాధ్యక్షులకర్తల జేయువారి కత్యంత సం
తోషప్రదముగానున్నది అట్టి సందేహాస్పదమని
ప్రశ్నలు, చెప్పులు, అనుపశిష్ఠాంత శిరోమ
ణులు పండితులు మాయందనుగ్రహించి గ్రహ
ణము సంస్థవించునా. ఏయేయేశములకు కనుపదు
నో ఉదాహరణసహితముగా వివరముగా ప్రతి
కాపులు ప్రకటించి లోకమునకు మహోప
కారము గావించుదురుగాకయని ప్రార్థన.

బి. వి. రాజేశ్వర్ బోషి.

ఆంధ్రపత్రికకొక సూచన

"ఆంధ్రపత్రిక" ఆంధ్రావని (1లక్ష10వేల చ॥మైళ్ళ)కంతకును చెందును. ఈపత్రికారాజము ఆంధ్రులను మేల్కొల్పినది. దీనినిచూచి ప్రతిఆంధ్రుడు గర్వింపగలడు. "గోలకొండపత్రిక" వలెనే ప్రజాహృదయమును కనిపెట్టి ఆంధ్రప్రబోధము చేయుచుండును. అట్టి ఏకైక ఆంధ్రదినపత్రికకు పశ్చిమాంధ్రములో మొన్న మొన్నటివరకు కడప, అనంతపుర నగరములకు నిర్ణయమైన విలేఖరిలేకుండెను. పూర్వాంధ్రసీమలో ప్రతితాలూకా ప్రధానస్థానమునకు విలేఖరుల నేర్పరచియుండగా పశ్చిమాంధ్రములో కొన్ని మండల రాజధానులలోకూడ ఆంధ్రపత్రికా విలేఖరులు లేకపోవు టాశ్చర్యము కాదా!

ఇంక తెలంగాణముమాట ఏమిచెప్పను? 40 వేల చదరపు మైళ్ళవిస్తీర్ణము 8 జిల్లాలు, 70 లక్షల ఆంధ్రప్రజకలిగిన తెలంగాణమును ఆంధ్రభూమినిగురించి పూర్వ పశ్చిమాంధ్రసీముల వారు విశేషములను తెలిసికొనుటత్యావసరము కాదా? మరచిరని. తెలంగాణములో యిన్ని జిల్లాలున్నవనికాని, ఆజిల్లాలపేరులుకాని, యింత జనసంఖ్యయున్నదనికాని ఆంధ్రరాష్ట్రములోని విద్యావంతులలో నూటికిరుగురికైనను తెలియదని నానమ్మకము. ఆంధ్రనాయకులలోకూడ చాలమందికి తెలియదనిన తప్పుకాదు. అహా! వంగజాతికిని ఆంధ్రజాతికిని ఎంత భేదాయున్నదో! ఆందుచేతనే బ్రిటిషుప్రభుత్వమువారు వంగవిభజన చేయలేకపోయిరి. ఉగ్రశిఖరమున ఆంధ్రవిభజన చేయగలిగిరి.

హైదరాబాదునుండి వారమున కొకసారియో రెండుసార్లో తెలంగాణావార్తలు ఆంధ్రపత్రికలో ప్రచురింపబడినచాలును. "హిందూ" "మద్రాసు మెయిలు" "... ఇండియా" మున్నగు పత్రికలుకూడ ... ప్రచురించుచు నేయుండును. ఇంక "ఆంధ్రపత్రిక" ... చేయుచున్నది? ... ...యమున్న ...

నిమిది తెలంగాణామండల రాజధానులనుండి ప్రముఖమైనను వార్తలను తెప్పించి ప్రచురించుటవలసిన ఆవశ్యకత ఎంతేనికలదు. నాపత్రికాదనను దూరదృష్టితో నాలోచించునో బుద్ధిమంతుడైన ప్రతిఆంధ్రుడు నాతో నేకీభవింకమానడు. తెలంగాణములో ఆంధ్రపత్రికాప్రచారము తక్కువని కారణముచూపరాదు. ఒక అవిదినిమండల ముఖ్యస్థానములలోను ఉచితముగ వార్తలను పంపెడిగౌరవవిలేఖరులు దొరకగలరని నావిశ్వాసము. ఇదివరలోనె ట్లున్నను యింతటినుండియైనను తెలుగు దినపత్రికలు—ముఖ్యముగా ఆంధ్రపత్రిక యీవిషయమై శ్రద్ధవహించునని తలంచెదను. తెలంగాణావాసులు నాయభిప్రాయముతో నేకీభవించి కార్యసాధనకై చూచెదరుగాక!

— అంగీరసుడు

విజ్ఞప్తి

మందిర నిర్మాణనిధి
రూపాయి ఫండు

హైద్రాబాదు సుల్తాన్ బజారులోని బాలికల ఉన్నతపాఠశాల గత ఎనిమిదిసంవత్సరములనుండి బాలికలందు ఉన్నత విద్యావ్యాప్తికై చేయుచున్న కృషి సర్వజనవిదితమై యున్నది. బాలికల సంఖ్యాభివృద్ధినిబట్టియు, అవసరములబట్టియు దీనికి స్వంతభవనము సత్వరముగ నేర్పడు నావశ్యకత కలిగినది. కీ. శే. పండిత కేశవరావుగారి కొమారులగు విద్యాలంకార్ వినాయకరావుగారు వారిసోదరుల సమ్మతితో విశాలమైనభూమిని దానమొనర్చియున్నారు. మందిరనిర్మాణ ప్రయత్నములు జరుగుచున్నవి. సుమారు 30వేలరూపాయిలు అవసరమని అంచనా వేయబడియున్నది. గొప్పమొత్తములు విరాళములుగ ఆశేకులు వాగ్దాన మొనర్చియున్నారు. కాని జనసామాన్యమున కనుకూలముగా నుండునట్లు ఒకరూపాయి ఫండు ఏర్పాటుచేయబడినది. ఒకరూపాయి టికెట్లు అచ్చొత్తించబడినవి. ఒక్కొక్కపుస్తకమున ౨౫ టికెట్లు గలవు. ఈసందర్భమున అభిమానపూర్వకముగ విద్యార్థులును, విద్యార్థినులును, జిల్లాలలోనుండు సోదరసోదరీమణులును ప్రచారము చేసి కొంతసైకము సేకరించి పంపుట కనుకూలమిందువలన ఏర్పడినది. కావున అభిమానులగువారు ఈటికెట్లపుస్తకములను వ్రాసి తెప్పించుకొని, మందిరనిర్మాణనిధికి తోడ్పడవచ్చును. స్త్రీవిద్యాభిమానులు తమ సేవాలాభమును గలిగించెదరుగాక యని గోరుచున్నాము.

కమిటీ అధ్యక్షులగు రాజాబహద్దుర వేంకటరామారెడ్డి ఓ.బి.ఇ గారి ఆజ్ఞానుసారము.

౮౩, లక్ష్మీవిలాస్	బూర్గుల రామకృష్ణారావు బి ఏ,ఎల్ ఎల్.బి
సుల్తాన్ బజారు,	మాడపాటి
హైద్రాబాదు	హనుమంతరావు
౧౮-౫-౧౯౩౬	కార్యదర్శులు.

౧౨వ అఖిలభారత వీరశైవ మహాసభ

రాయచూరు (నైజాంస్టేటు)

ఆస్తిక మహాశయులగు సమస్త వీరశైవులకు వినయపూర్వకముగ విజ్ఞాపించునదేమన వీరశైవుల ధార్మిక, ఆర్థిక, నైతిక సాంఘికాభివృద్ధులకు ఆధారభూతమగు శ్రీమద్వీరశైవమహాసభ ఈధాతృసంవత్సర జ్యేష్ఠశు ౧౨-౧౩-౧౪ లకు సరియగు జూన్ నెల ౨-౩ తేదులు [తీరు నెల ౨౮-౨౯] మంగళ, బుధవారములందు రాయచూరులో జరుగునటుల నియామకమైనది.

ఇట్టిమహాసభకు సుప్రసిద్ధులగు దివాన్ బహద్దరు శ్రీయుత తోటప్పసిద్దప్ప కంబళి [బొంబాయి విద్యాశాఖమంత్రి] గారు అధ్యక్షులగుటకు సమ్మతించినారు.

సభాప్రవేశ రుసుము మూడుతరగతులుగ నుండును —

[౧] సదస్యులు [౨] ప్రతినిధులు [౩] ప్రేక్షకులు

ఈ మూడుతరగతులలో సదస్యులు రు ౧౦ లును, ప్రతినిధులు రు ౫, ప్రేక్షకులు రు ౨ ప్రవేశధనము చెల్లింపవలసియుండును.

వసతి మరియు భోజనాదివ్యవస్థలు స్వాగతసంఘమువారిచే సదస్యులు, ప్రతినిధులకుమాత్రమే చేయబడును గనుక సదస్యులుగను ప్రతినిధులుగను దయచేయ నెంచువారు తప్పక వైశాఖబ ౩౦ల వరకు అహ్వానసంఘ కార్యదర్శిగారికి తెలుప ప్రార్థితులు. ప్రత్యేకవసతులు గోరువారు వంటపాత్రలు, పరుపులు మొదలగునవి వెంటతెచ్చుకొనట ఉచితము.

ఇట్లు
విధేయుడు,
హారిని, విరూపాక్షిగౌడ, హైకోర్టు వకీలు,
అహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి
అఖిలభారత వీరశైవ మహాసభ
రాయచూరు

నృత్యములలో పోటీలు

(ఒకవిలేఖరి)

...లో మే ౨౮ తేది రాత్రి గంట ... శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆజ్ఞ ... సువర్ణ హస్తకంకణ అభినవ భక్త ...ంజేయ బిరుదాంకితులగు వైశ్యభూషణ బొమ్మిసెట్టి సత్యనారాయణదాసు గారినుండి భజన గాన నృత్యములు నేర్చుకొనుచున్న వెంకటేశ్వర ఆర్యవైశ్య పాండురంగ భక్త భజనసమాజము సభ్యులకు మద్దిపిచ్చయ్యగారు, ఆకుల వెంకటనారాయణగార్ల యాజమాన్యమున గానము, అడుగుల వేయుటలో పోటీలు జరిగెను, అందు గజానన ప్రార్థన, గురుప్రార్థన జండావందనము, విఠల్ పూజ కోలాటవరుసలు మరియు సక్కుబాయి, శివయోగి, అత్త, విశ్వతి మొదలయినవారు పండరీపురము పోవుట, గోపికతో కృష్ణుడు రాసక్రీడలాడుట, వెన్నదొంగిలించుట, కాళింగమర్దనము పోవుట యింకా కొన్ని మృదుమధురమయిన కీర్తనలతో భజన జరుపబడెను సుమారు రెండుమూడువేలు జనులు చూచుటకు వచ్చియుండిరి. భజన మెంబరు లందరిలో వాశికర్ల కోటయ్య ౨. వల్లంనాగభూషణం ౩ దోసపాటి కొండయ్య ౪ అచ్చిముత్తయ్య ౫ పసుపులేటి నారాయణ అనేవ్యక్తులు భజనకీర్తనలు చదువుటలో, అడుగులువేయుటలో చాలా భక్తిరసముగా నటించిరి అని ప్రేక్షకులెల్లరి అభిప్రాయముతో యజమానులయినవారు శ్రీ దాసుగారితో నుడువ, శ్రీవారు అందరిలో వీరెమిన్నయనిపలుకుచు వారికి గజ్జెయు, జండావయిచ్చి కొన్ని నీతులు బోధించిరి. అంత భజన కాలక్షేపము ముగిసెను ప్రేక్షకులెల్లరు దాసుగారికి వారివారికితోచినరీతిగ డబ్బు, మరికొందరు వస్తుపూర్వకముగా నిచ్చిరి.



గ్రామ సమాచారములు

సవర్ణులతోడి హరిజనులకుకూడ బావులు

ప్రభుత్వముచే త్రవ్వించబడుచుండుట

గుల్బర్గాజిల్లా జేవర్గితాలూకానుండి వచ్చిన వార్త ఇటుల తెల్పుచున్నది.

చుట్టుముట్టు గ్రామములకు నీరు చిక్కకుండుటవల్ల ప్రభుత్వమువారిపక్షమున జేవర్గిక్రిందిగ్రామములలో బావులు త్రవ్వించబడుచున్నవి. ఇందుకు ప్రత్యేకఉద్యోగులు క్యాంపువేసికొని యున్నారు. సవర్ణులతోబాటు హరిజనులకుకూడా హరివాడలలో బావులు త్రవ్వింపబడుచున్నవి.

హుమ్నాబాదు రైతుల మొఱ

బిదరుజిల్లాలోని హుమ్నాబాదు (సర్ఫ్‌ఖాసు) రైతులు అత్రాఫుబల్దా జిల్లాఅదాలతు దివాని సాజంగారి కొక విన్నపము నంపుకొనిరి. అందిట్లున్నది:—

హుమ్నాబాదులోవ్యాపారము బాగుగాజరుగుచుండుటచే అక్కడి న్యాయస్థానములో అభియోగములసంఖ్య చాలాయుండును. అట్టితరి అక్కడి న్యాయస్థానమునకు ౧౦౦రూ. విలువగల అభియోగములమాత్రమే పరిష్కరించుఅధికారముండుటవల్ల స్థానికులకుచాలఇబ్బంది కలుగుచున్నదనియు, ప్రతిచిన్నమాటికి ౫౦ మైళ్లదూరమున్న జిల్లాన్యాయస్థానమునకు పోవుట సులభసాధ్యముకాదు కావున అక్కడి న్యాయస్థానమునకు ౩౦౦ రూ. విలువగల అభియోగముల పరిష్కరింపు అధికారమొసగిన రైతులకు బహుసౌకర్యములు కలుగును.”

వైద్యాలయమునకై రైతుల దరఖాస్తు

పాలమూరుజిల్లా పర్గితాలూకాలోని మహమ్మదాబాదు జనసంఖ్య ౨౫౦౦ యున్నది. ఇచట బాలబాలికలకు పాఠశాలలతోపాటు హరిజనులకుకూడా పాఠశాల ఉన్నది. కాని ప్రభుత్వవైద్యాలయము లేనందున రైతులు దానికై దరఖాస్తుపెట్టుకొనినారు.

జి. ఐ. పి. అధికారులకు షాహబాదు పౌరుల మొఱ

షాహబాదువాసులు జి. ఐ. పి. ఇనుపదారి అధికారులకు ఎన్నియోవిన్నపము లంపుకొనిరి. స్టేషను మాస్టరుగూడా సిఫార్సు చేసియుండెను. వాటియన్నిటికి చెవిటిచెవి పెట్టబడినందున మొన్ననే మరియొక విన్నపమంపుకొనబడెను. సంగతియేమన, గ్రామమధ్యమున ఇనుపదారియుండుటచే కలవలివారు అవలివాడకు పోవునపుడు దానిని దాటిపోవలయును. ఇంజనులుసమయాసమయములేక తిరుగుచుండును. వంతెనలేకుండుటచే ప్రాణనష్టములు జరుగుఅవకాశమున్నది. కొన్నిదినముల క్రిందట ఒక ముదుసలి ఇంజనుక్రిందపడి చనిపోయియుండెను.

నారాయణపేటలో పారిశుద్ధ్య లోపము

పాలమూరుజిల్లాలోచేరిన నారాయణపేటలో పారిశుద్ధ్యము అంతబాగుగాలేదు. మురికికాలువలు సరిగా పారకుండుట, పందుగొందులలో చెత్తకుప్పలు పడియుండును. రాజమార్గ పరిస్థితికూడా చెడిపోయినది. ఇచట మాధ్యమిక పాఠశాలకలదు.

ఈరాని మోటారుసర్వీసుపై రైతుల అతృప్తి

అవ్వల్ తాలుద్దారుకు విన్నపము

జేవర్గి [గుల్బర్గా] రైతులు గుల్బర్గా అవ్వలు తాలుద్దారుగారి కొకవిన్నపమంపుకొనిరి. అందు షోలాపూరునకు నడచు ఈరాని మోటారు సర్వీసు, పూర్వముకన్న ఎక్కువచార్జి తీసికొనుచున్నదనియు, ఎక్కువప్రయాణీకులను కూర్చుండబెట్టుచున్నదనియు, సర్వీసు ఉద్యోగులు గడుసువారనియు పేర్కొనబడియుండెను. అందుచే జేవర్గితహసీల్దారుగారు ౨౭-౭-౪౫ రోజు రైతులఎదుట సర్వీసుపరీక్షించిరి. అందు రైతులు పేర్కొన్న కొన్నిఆరోపణలుసత్యములైయుండెను. చర్యగైకొనుటకు పైఅధికారులకు తహసీల్దారుగారు సమాచారముల నంపుకొనిరి.

ఉస్మానియా మోటరుసర్వీసు గుత్తాకాలము హెచ్చించుటకు రైతుల దరఖాస్తులు

హుమ్నాబాదు, కల్యాణిమధ్యనడుచుచున్న మోటారుసర్వీసు ఉస్మానియా మోటారుసర్వీసువారిది. వచ్చే మహారేవరుతో ఈకంపెని గుత్తాకాలము సమాప్తమగును. రైతులు ఈసర్వీసు గుత్తాకాలమును హెచ్చింపవలెనని దరఖాస్తులు పెట్టుకొనిరనియు, స్థానికోద్యోగులందుకు సిఫార్సుకూడా చేసిరనియు ఒ. న్యూసు తెలుపుచున్నది.

నారాయణపేట స్థితిగతులు

ఇచ్చట ౨౦వేలజనసంఖ్యగలదు. వ్యాపారపుబస్తీ. కాని రాజమార్గములు మంచిస్థితిలో లేవు. నారాయణపేటనుండి సదాశివపేటకు పోవు రాజమార్గము చెడ్డస్థితిలోనున్నది. ఇక్కడికి స్టేషను సైదాపురము ౨౦మైళ్లదూరమునగలదు. మధ్యనొక కాలువగలదు. అది చిన్నవర్షమురాగానే నిండి ప్రయాణము నాపివేయును. టప్పాకూడా ఆగుచుండును.

ఇక్కడిదమానాపల్లి సర్వీసుకలదు. కిరాయి మైలు ౧కి ౦-౧-౦. రైల్వేబస్సు నడుపబడునని వింటిమి. కాని కాలువలు రాజమార్గములు బాగుపరచబడలేదు.

రైతులభాష తెలిసిన తహసీల్దారునందు రైతులవిశ్వాసము

[ఒకరైతు]

ఖమ్మంతాలూకతహసీల్దారుఅగుమన్నమదు పద్యాభిరామపేర్ బి. ఏ. గారు మాతాలూకాకువచ్చి కొలదికాలమేఅయినది. వీరుయువకులు, మంచిఉత్సాహముగలవారు. వీరికి తెలుగు బాగావచ్చును. కనుక రైతుసోదరులు తమ చిక్కులను స్పష్టముగా చెప్పుకొనుచున్నారు. మంచి శాంతపురుషులు గాన రైతులు ఎంతసేపు చెప్పుకొన్నను శ్రద్ధగావినుటయు,వినినదానికి నెమ్మదిగా జవాబుచెప్పుటయు జరుగుచున్నది. వీరివంటి అధికారులు చాలాస్వల్పమని చాలామంది అనుకొనుచున్నారు. వీరియొక్క చాకచక్యమువలన ఈకచహరీలో రైతుసోదరులకు గలపనులు ఎక్కువ నష్టముపొందకొకుండా జరుగునేమోయని నమ్ముచున్నాము.

రైతుల ఋణముల విచారణ

గుల్బర్గాలో ముగియుట

భూమ్యాదాయశాఖ అధికారులు రైతుల ఋణవిచారణ సల్పుచున్నసంగతి! మీకు ప్రతితాలూకాలోనున్న [illegible] స్వయముగ [illegible] గ్రామములు ప్రత్యేకించి విచారణ సల్పుచున్నారు. గుల్బర్గాజిల్లాలో ౩౧-౭-౪౫ వరకు విచారణ ముగిసినది. సాహుకార్లు తమ ఖాతాలను సరిగా చూపకుండుటవల్లను, రైతులును సమాచారముల నిజముగా చెప్పకుండుటవల్లను నిజమైన అంకెలు తెలుసుకొన్నవని అధికారులభిప్రాయపడుచున్నారు. సంఘాములలోనైతే “సాహుకారులకాపవము” ఇదిఏలుచున్నదో, వారి ఖాతాల విషయము సులభముగా తెలియగలదని కొందరభిప్రాయపడుచున్నారు.

బాలికల ఉన్నతపాఠశాలను ఓవర్సీయరుగారు అభినందించుట

[ఒకరైతు]

శ్రీ. యం. సోమసుందరం గారు వరంగల్ జిల్లాయందు పి. ఆర్. డ్యూ. హౌస్ ఓవర్సీర్‌గా పనిచేయుచుండిరి. ఈగ్రామ చెరువుల కొలతకువచ్చినప్పుడు వీరి దర్శనభాగ్యము కలిగినది. అధికారగర్వము లేకుండా నెమ్మదిగా మాట్లాడుటముగలదు. ఈసందర్భమున హయదరాబాదులోగల బాలికాపాఠశాల వృత్తాంతమువచ్చినది. వీరికి మాతృభారతిప్రతులను చూపించితిని. అమితానందముతో ఈపాఠశాలకు ఎక్కువచందాదారులను చేర్పవలెనని చెప్పి మాతృభారతిపుస్తకములను తీసుకొనివెళ్లినారు. వీరి భాషాభిమానము కొనియాడ తగినది.

యోగానంద ఆంధ్ర హరిజనపాఠశాల, పెదమండువ

ప్రథమనివేదిక

మాగ్రామమునందు ఆంధ్ర హరిజనపాఠశాలయను పేరుతో మాలదాసు వర్గస్థుడు కుంద్రగంగయ్యయను హరిజనుని ఉపాధ్యాయత్వముక్రింద ౯-౬-౩౪ తేదీన హరిజనపాఠశాలను స్థాపించితిమి. ఈపాఠశాలయందు ప్రథమత ౨౩హరిజన [మాదిగ] బాలురును; ౪హరిజన [మాదిగ] బాలికలును విద్యార్థులుగాచేరి విద్యనభ్యసించుచున్నారు. ఈపాఠశాలకు సంబంధించిన ఆదాయవ్యయవివరణ ౧౯౩౪ సెప్టెంబరు మాసాంతమువరకు ఈక్రిందనుదహరింపబడినవి.

ఆదాయవ్యయములు

	బండీలు	హాలీలు
1. నాచేస్వయము గాన్వయములలో యివ్వబడినవి.	31-8-0	3-0-0
2. కృష్ణాజిల్లా కొలంకచింత హరిజనసేవాసంఘకార్యదర్శిగారి విరాళము	1-0-0	
3. స్వగ్రామహరిజనులొసగినది	0-12-0	
మొత్తంఆదాయం కంగా	33-4-0	3-0-0
వ్యయము		
1. ఉపాధ్యాయుల జీతంక్రింద	26-0-0	
2. ఉపాధ్యాయునినివేశనార్థము తాత్కాలికగృహనిర్మాణమునకు.	3-0-0	
3. హరిజనవిద్యార్థులపలకలనిమిత్తం	2-8-0	
మొత్తం వ్యయంపోను	31-8-0	
నిలువ	1-12-0	

అయితరాజు వడికంటి నారాయణరావు
పాఠశాల స్థాపకుడు

కలరానివారణకు చందాలు.

సిద్దిపేట, ౨౬-౮-౪౫ ఫ.

ఇచ్చట ఒక నెలకు పూర్వము కలరా వ్యాపించియుండెను. కాని అంతఎక్కువ తీవ్రముగా లేకుండెను. ఇప్పుడు అయిదు ఆరు దినములనుండి వ్యాధి కొంచెము తీవ్రముగాకనబడుచున్నది. సుమారు ౧౫ కేసులు అయినవి. ఇచ్చట డాక్టరగు శ్రీయుత వీరభద్రరావు గారు కేసులైనవారి ఇండ్లకు వెళ్లి డిస్ ఇన్ ఫెక్షను చేయించి ఇంటివారికి, ఇంటిప్రక్కలయందుండు వారికిన్నికూడ టీకాలువేయుచు ఉపచారములో చాల శ్రద్ధ చేసుకొనుచున్నారు. ప్రజోపకార బుద్ధిగల యిచ్చటి కొందరు కోమటుగారులు చందాలు ప్రోగుచేసి, కలరా నివారణౌషధములు తయారుచేయించి ఉచితముగా పంచుచున్నారు.

గ్రంధాలయము.

పునఃస్థాపితమైన ఉమామహేశ్వరాంధ్ర గ్రంధాలయము ఒకసంవత్సరమునుండి బాగుగా పనిచేయుచున్నది ఇంతవరకుండిన గ్రంధములు గాక కొందరు దాతలు కొన్ని పుస్తకములనొసగిరి. గ్రంధాలయ ద్రవ్యముతోను కొన్నిపుస్తకములు కొనబడినవి. ఆంధ్ర జనపత్రిక, ప్రజామిత్ర, యువగవాణి, గోలకొండ ఇంక కొన్ని మాసపత్రికలు ప్రభావతి, నవ్యలరాణి, చిత్రగుప్త, నక్షత్ర ప్రబోధిని వచ్చుచున్నవి

సుమారు ౧౭౦౦౦ నేల జనసంఖ్య కలిగిన యొక పెద్ద తాలూకా గ్రామమైనను పాఠకుల సంఖ్య తక్కువయున్నది. విద్యాభిమానము లేకపోవుటయే ఇందుకు కారణమైయుండవచ్చును పాఠకుల సంఖ్యను వృద్ధిపరచుటకు జనాకర్షణీయమగు రెండు సింగర్ బిల్యార్డుబోర్డులు ఉంచబడినవి.

పాఠశాల.

ఇచటి మాధ్యమికపాఠశాలయందు సుమారు ౨౫౦ విద్యార్థులుగలరు. ప్రస్తుతము వేసవి కాలము సెలవులగుటచే వార్షికపరీక్షానంతరము మూయబడినది. ఇది పరిస్థితులు బాగుగానే జరుగుచున్నవి.

శరభాలయము.

ఇచ్చట ఒక పురాతనమగు శరభారాధ్యప్రతిష్ఠిత విశ్వేశ్వరాలయముకలదు. జనులు దీనిని శరభాలయమని వాడుదురు. చాలాకాలము వరకు పూజానైవేద్యాదులు లేకుండుటచేకొంత మంది భక్తుల దృష్టి ప్రసరింప నాలుగు వత్సరములనుండి సక్రమముగా పూజాదులు జరుగుటయే కాక ఒక భక్త సమాజము ఏర్పడి ప్రతిసోమవారము భజనజరుగుచున్నది. భజనసమయమున భక్తిమార్గమును బోధించు ఉపన్యాసములు కూడ ఇవ్వబడుచున్నవి. ఈ ఆలయమునందు ఇంతవరకున్న విగ్రహములు శీర్ణావస్థయందుండుటచే ఈ భక్తసమాజమువారు కొందరు దాతల ప్రోత్సాహమున, పునఃప్రతిష్ఠ వైశాఖ శుద్ధ ౩ శుక్రవారమునాడు వేదోక్తముగా మహోత్సవముతో జరుపబడెను. ఒకవారము రోజులు [illegible] మరియు పురవాసులకు అన్నదానము జరుపబడెను. ఉత్సవసమయమున దూరదూరమునుండి ప్రేక్షకులేతెంచియుండిరి. వారందరికి భోజనవసతులు బాగుగాజరిగెను.

షాబాదులో నీటిసౌకర్యనిర్మాణమునకై ఒక లక్ష వ్యయము

గుల్బర్గా జిల్లాలోని షాబాదు(హాయగ్రామ)లో నీటిసౌకర్యము ఇంతవరకు లేకుండెను. ఇపుడు కొంతవరకు తీసికొని బరాబరు నిర్ధారణచేసినారు. షాబాదు సిమెంటుకంపెనీ [ఆ కంపెనీ] వారి కొంతవరకు స్వీకరించి సిమెంటుతోనే జలాశయము తయారుచేయదలచుచున్నారు. దాదాపు ఒకలక్షతో ఈపని ముగియగలదు.

బాసరరోడ్డు విశేషములు.

[విలేఖరి]

బాసర:— ౭-౮-౧౩౪౫ ఫ.

పట్నంనుండి నాగపూరురోడ్డు ఒకటిపోవును. ఇది మనరాజ్యములో పురాతన రాజమార్గము. సాధారణముగా అన్నిమార్గములపైనున్నట్లు ఈరోడ్డుపైనను గ్రామాముల పేర్లను తెలుపుపలకలు వ్రాయబడియుండెను. కాని విచిత్రమేమనగ, ఏనాములు చేయించిన పలకలపై ఉర్దు ఇంగ్లీషు భాషలలోనే వ్రాయబడియుండెను. దేశభాషయగు తెలుగుమాత్రమే వచ్చు బాటసారికి "ఏదిఏమిటో" తెలిసికొనవీలుండదు.— అటులే మైళ్లసంఖ్య తెలుపుటకు పాతబడినరాళ్లుకూడా. వాటిపై కొన్నిచోట్ల ఇంగ్లీషులోను, కొన్నిచోట్లకూడా ఇంగ్లీషులలోను అంకెలు చెక్కబడియుండెను —

కాని నిర్మలనుండి బాసరకుపోవు రాజమార్గమున మాత్రము అచటచట చెక్కలపై చెక్కి కట్టబడిన పలకలపై మూడుభాషలలో వ్రాసియుండెను.

గఢములు

సోన గఢము—

నిర్మలకు సమీపమున, సోన అను నొక కసుబా గ్రామము, ఇచట బ్రాహ్మణులెక్కువగా వసింతురు. గృహసంఖ్య ౨౦౦౦ పురాతనబస్తీ. ఇచట నొకగఢము (దుర్గము) మహారాష్ట్ర కట్టడమును బోలియున్నది. శ్రీ శివాజి మహారాజే కట్టించినారని వదంతి.

ఇటులనే నిర్మల (నిజామాబాదుజిల్లా)లోగూడ నున్నది. దీనిపేరు [శ్యామగఢము] ఇది సోనగఢముకన్న పెద్దది. గట్టిగానున్నది. పెద్దగానున్నది. ఇదియును శివాజిగారు కట్టించినారని వదంతి.



౩ తేది సాయంత్రము ౫-౩౦ గంటలకు యరల అను గ్రామములో పిడుగుపడినందున ఒక స్త్రీ ఒక పురుషుడు మృతినొందిరి.

బాలికల ఉన్నత పాఠశాల, సుల్తానుబజారు.

భూదానము

నల్లగొండ వాస్తవ్యులును, సుప్రసిద్ధులగు కంట్రాక్టరులునగు శ్రీయుత కొమ్మరాజు కోటేశ్వరరావుగారును, వారి ధర్మపత్ని శ్రీమతి కొమ్మరాజు గౌరమ్మగారును తమ స్వంత ముదగు పట్టాభూమి సుమారు ౧౬౭౭ యకరముల క్షేత్రాల్యము మూడువేల రూపాయిల విలువ గలిగి, గుట్టక్రింది అన్నవరము, కేసరాజుపల్లి, నూకవరము అను మూడు గ్రామములలోనున్న దానిని సుమారు ఏడుమిడుండెల విలువగల పళ్యాదులను సుల్తానుబజారులోని, బాలికల పాఠశాలకు స్థిరపరియము గా నుండుటకై పాఠశాల కమిటీ కృతులగు శ్రీరాజా బహాదరు వేంకటరామారెడ్డిగారి క్షేత్ర దాన మొసగి భూదానపత్రమును ౮ తీరు ౧౩౫౬ ఫసలీ తారీఖున నల్లగొండలో రిజిస్టరు చేయించి పాఠశాల కమిటీ కార్యదర్శికి అప్పగించిరి. వీరు సుమారు రూ ౫౦౦ల విలువగల రెండు సంపుటముల [విజ్ఞానసర్వస్వము] పాఠశాల గ్రంథాలయమునకై అనుగ్రహించిరి

ఈకార్యమునకై త్యాగ మొనర్చిన దంపతుల స్త్రీవిద్యాభిమానము ప్రశంసనీయము. పాఠశాల సిరాదాయమునకై భూదానము ఒసగిన వారిలో వీరే మొట్టమొదటివారు. సంపన్నులు, వదాన్యులగు వీరికి దైవము ఆయురారోగ్యములనొసగి రక్షించుగాక

ఈకార్యమునందు అవిశ్రాంతముగ తోడ్పడిన స్థానిక న్యాయవాదులు శ్రీయుతులు ముప్పవరపు నారాయణరెడ్డి, బోయినపల్లి వేంకటరామ నరసింహారావు, పులిజాల వేంకట రంగరావుగారలు ప్రశంసార్హులైయున్నారు

ఈదాతలగు కొమ్మరాజు దంపతుల యుదాహరణము ఇతర సంపన్నుల కాదర్శప్రాయమని చెప్పవలసియుండలేదు

సర్ఫేఖాసు జాగీరులలో క్రొత్త వ్యవస్థలు

నూతన నియామకము

హైదరాబాదు ౫ తీరు

సర్ఫేఖాసు జాగీరులలో అబ్కారీలో క్రొత్త విధానములు జరుపుటకు మహమ్మదు అహమదు మొయిద్దీన్ [కోస్గువాగ్డు నాజం] గారు నియోగింపబడనున్నారనియు వారిస్థానమున మహబూబు లీసా [మదద్గారు మాలు] గారు రానున్నారనియు వదంతి గలదు

కట్టడములకు మంజూరీ

హైదరాబాదు ౫ తీరు

వరంగల్లు జిల్లాలోని పాలంపేట గ్రామమున కుండిమేడికుంట బాగు పరచుటకై ౪౩౩౦ రూ. చీఫు ఇంజనీయరు, నిర్మాణశాఖ కార్యదర్శిగార్ల కార్యాలయము నుండి మంజూరు చేయబడినది.

సైకిళ్ళకు హెచ్చరిక

హైదరాబాదు, ౫ తీరు.

తీర్థసెలలో ౬-౧౫ గంటలనుండి రాజమార్గములపై సైకిలుతురు చేయబడునని యు, అప్పటి నుండి సైకిలు మొదలగు వాహనములు వెలుగవలయునని పురపాలక సాంఘిక కార్యాలయమునుండి రక్షక శాఖవారికి తెలుపబడినది.

రాకపోకలు

న. నవాబు సాలారుజంగు బహాదరుగారు ౫ తేదీ ఉదయము ప్రొద్దున బొంబాయినుండి నగరము తిరిగి వచ్చిరి

స్థానిక వార్తలు

దొంగ నాణెముల చెలామణి

పరిశోధక శాఖవారి విచారణ

హైదరాబాద్ [దక్కను] ౫ తీరు ౧౩౫౬

కొంత కాలమునుండి హైదరాబాదు, సికిందరాబాదుల లో దొంగ నాణెములు సంచారమందుండెను అందు అర్ధరూపాయలు, అధికము. రైల్వే బస్సులలో చెలామణియందుండెను మొన్న ఒక బ్యారిష్టరుగారు బస్సులో ప్రయాణము చేయుచుండ కండక్టరు అర్ధరూపాయ దొంగ నాణె మొకటిచ్చెను అప్పుని వతడు కొత్వాలుగారివద్దకుపంప, వారు అపరాధ పరిశోధకశాఖకుపంపి పరిశోధన కాజ్ఞ యొసగిరి

ఒక పంజాబీయుడు బీరుమహమ్మదు షేఖు భోలా సాయంత్రము అఫ్జలుగంజునుండి సుల్తానుబజారుకు బస్సులో ప్రయాణము చేయుచు ౦-౦-౫ టిక్కెట్టుకై ౦ ౧-౦ (దొంగ నాణెము) ఇచ్చుచుండెను కండక్టరు అనుమానపడగా, రెండవది తీసి ఇచ్చుచుండెను ఈ సంగతి తెలిసికొని, ౩తీయరోజు అపరాధ పరిశోధక శాఖవారు సుల్తానుబజారులో వానిని పట్టుకొనిరి పంచులముందు సోదా చేయబడగా నిజమైన నాణెములతో పాటు ఇనుము, వెండి ఇత్తడియొనకలు సాధారణముగా నాణెములు చేయుటలో పనికివచ్చునవి బయల్పడెను యీ ఖురాతుపూరాలోను అతనిఇంటిని సోదా చేయగా నాణెములు చేయు పనిముట్లు కొన్ని అర్ధరూపాయలు, రూపాయిలు దొరకెను అతడు కొండెద్దనుండి నగరములో నివసించుచున్నాడనియు, ఇంతకుపూర్వ మొకసారి చారుమినారవాడలో దొంగ నాణెములు చేయు నేరమునకే పట్టుబడెననియు, అప్పుడతనివద్ద పనిముట్లు బయల్పడెననియు వినబడెననియు తెలియుచున్నది ఈరెండు సంవత్సరములలో నీడెన్ని నాణెములు చెలామణిచేసినది మొదలగు విషయములు తెలిసికొన అపరాధ పరిశోధక శాఖ ప్రయత్నించుచున్నది

బ్రాహ్మణ వితంతు వివాహము

హైదరాబాదు ౧౫ మే ౧౯౪౭

ఒక విశేషము ఇట్లు వ్రాసినాడు —

గత సాయంకాలము హైదరాబాదులో గోషామహలులో ఒక బ్రాహ్మణ వితంతు వివాహము జరిగెను. వరుడు హైదరాబాదు నిర్మాణశాఖలో మదద్గారు మొహతెమిం పని చేయుచున్న యం. పి. రంగయ్యశాస్త్రిగారు, వయస్సు సుమారు ౪౫ ఏండ్లు శ్రీవైష్ణవ కులము వధువు సౌభాగ్యవతి సావిత్రిబాయి వయస్సు సుమారు ౩౦ ఏండ్లు, ఈమె ౩౫దెబ్బ నివాసిని. తంజావూరు దేశస్థ బ్రాహ్మణ కులమునకు చెందినది. తంజావూరు మహారాష్ట్ర దేశస్థ బ్రాహ్మణులు చేయగు బాలకృష్ణారావు, బి.ఏ., బి.ఎల్. గారు పౌరోహిత్యము చేసిరి

ఉస్మానియా విద్యార్థులకు అన్నాసిగ్నాక్ కెడంటి దర్శనభాగ్యము

ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులు ప్రయాణము చేయుచు గాంధీతో చేతిలోనే అన్నాసిగారు మరణించినట్లు వారెచట నే యున్నందున, శవము వెంటనుండి, కాంగ్రెసు నాయకులతోను, శ్రీ శ్రీ అత్మకథను సానుభూతి తెలిపిరి

ఆంధ్ర మహాసభ స్థాయీ సంఘము, ఆంధ్రనిధి.

మహాబూబునగరము జిల్లా సంఘముయొక్క ఉపాధ్యక్షులగు శ్రీయుత వేంకటనారాయణ రెడ్డి ముఖ్తేదారు, పాదువగిరముగారు సిరిసిల్లను మహాసభలో ఆంధ్రనిధికొరకు చేసిన వాగ్దానము బాబతు పైకము [౧౦౦] వందరూపాయలు ప్రసాదించినారు వారుచూపిన ప్రేమపూరితమైన అభిమానమునకు స్థాయిసంఘము పక్షమున మనఃపూర్వకమైన వందనములు తెలుపుచున్నాము

సిరిసిల్ల మహాసభలో వాగ్దానము చేసినవారికి న ప్రముఖులందరు తమతమ వాగ్దత్తముల రొక్కము స్థాయిసంఘ కార్యాలయమునకు పంపి సంఘ కార్యక్రమములు నెరవేర్పుటలో సహాయపడి, కృతజ్ఞతాపాత్రులగుదురని ప్రార్థించుచున్నాము ఇంతవరకే లేఖల ద్వారా పత్రిక ద్వారా వాగ్దానము చేసిన మహాశయులను విరాళముల ప్రసాదించుటకయి నివేదించుకొనుచుంటిమి మరల యిప్పుడు పునశ్చరణ చేయుచున్నందుకు క్షమించి విరాళముల నొసగగలరని ప్రార్థించుచున్నాము.

శ్రీనివాసరెడ్డిగారు, హైకోర్టు వకీలు

జాంబాగు రు ౫-౦-౦

ఇట్లు,

ర/సు ప్రతాపరెడ్డి

మం రామచంద్రరావు

(కార్యదర్శులు)

రాకపోకలు

రాజా శివరాజ్ బహాదరు స్టేటు కమిటీసభ్యులగు నవాబు అలీ నవాజుజంగుగారు విదేశయాత్రకై వెళ్ళియున్నారు

నవాబు సాలారుజంగు బహాదరుగారు ఇంగ్లాండుకు పోవు నుద్దేశముతో తీసుకొనిపోవు బొంబాయి వెళ్ళిరి — శ్రీమతి సరోజినీనాయుడుగారు ఒక మహాసభలో పాల్గొనుటకుగాను ఉత్తరు బొంబాయి వెళ్ళిరి ౧౬-౫-౪౭ మేనెల పసిరము తిరిగి రాగలరు — నగరాభివృద్ధిశాఖ నాజముగు మెహదీ ఫాజలుగారు ౫ తేదీ రాత్రిబండిలో బొంబాయికి పోయిరి

బ్లీచింగు పౌడరుప్పై యుకముతోని సంద్వము

కొంతకాలము క్రితము క్రమముగా సెప్పింపబడుట్లు దీనికుపాతకపయి దినుపతిపత్ను పోనీ చేయుటకు ప్రభువుగారి ఫర్మాను అనుసారం సర్కారు సాలారుజంగుగారి ఆజ్ఞానుసారం ఆమోదము ఒసగబడినది

మోటారు ప్రమాదము

౩తేదీ రాత్రి ౧౦ గం లకు ఉస్మానుగంజు వద్ద ౪౫ ఏండ్లు గల ఒకనిని మోటారు ఢీకొనినందున కాలు చేతికి గాయములు తగిలెను. అతనిని అంబులెన్సుద్వారా అతడు వైద్యాలయమునకు గొంపోబడెను

మెకంజీగారి స్థానమున రాగలవారు

ప్రభుత్వమునకు సిఫారసు

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ మెకంజీగారు వచ్చె జూలైలో తమ ప్రొఫెసర్ పదవినుండి ఇండియా ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు పనిని గ్రహింపనున్నారు వారిస్థానమున ఈరెండు సంవత్సరములు పని చేయుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయ కౌన్సిల్ వారు ప్రిన్సిపాలు ఖాజా మహమ్మదు హుసేనుగారిని నియోగించుటకై ప్రభుత్వ కార్యాలయమునకు సిఫారసు పంపబడినదని తెలియుచున్నది. నీజాదికొకసారి మెకంజీగారు హైదరాబాదుకువచ్చి, ఇక్కడి విద్యావిషయముల సలహా అభిప్రాయములనుకూడా నిచ్చెదరట

కీ. శే. గిరిరావుగారినిగూర్చి విషాద ప్రకటనము

న్యాయస్థానాలమూసి

రాజా బహాదరు పండిత గిరిరావుగారు దివంగతులైనందున విషాదసూచకముగా ఉన్నత న్యాయస్థానము జొడిషలు మరియు ఫౌజ్దారి సెషను న్యాయస్థానములు మూసివేయబడెను ఉన్నత న్యాయస్థానము మూసివేయబడుటకు ముందు నవాబు నాజరుయార్జంగు బహాదరుగారు కీ॥ శే॥ గిరిరావుగారి గుణములను, వారుచేసిన సేవనుగూర్చి చిన్న యుపన్యాస మొసగిరి

సనాతనుల విషాదము

రాజా బహాదరు పండిత గిరిరావుగారు సనాతనధర్మాభిమానులైయుండిరి వారు కీ॥ శే॥ అగుటచే సనాతనీయులకేకాక మన దేశీయులందరకును గొప్పనష్టము వాటిల్లినది ఈశ్వరుడు వారి యాత్మకు శాంతినొసగుగాక! యని సనాతనధర్మ సభాకార్యవర్గ ప్రకటించినాడు

సనాతనధార్మిక ప్రవచనము

శ్రీ సనాతనధర్మ సంఘ యాజమాన్యమున ౧౩ మే నుండి ప్రతిరోజ సాయంత్రము ౬-౩౦గం టలకు గౌలీగూడెములోని శ్రీరామ మందిరములో శ్రీమాన్ భరతరావు కులకర్ణి బి. ఏ. ఎల్ ఎల్. బి. గారు గానుబోధనుగూర్చి ధార్మిక ప్రవచనము చేతురు

కీ॥ శే॥ గిరిరావుగారికై విషాదము

గత బుధవారమునాడు గుల్బర్గా వకీళ్ల సంఘము సమావేశమై రాజాబహాదర్ పండిత్ గిరిరావుగారి మరణమునకై విషాదమును ప్రకటించు తీర్మానము గావించెను

ప్రతాపరుద్ర గ్రంథాలయ వార్షికోత్సవము, నిజామాబాద్.

పై గ్రంథాలయ వార్షికోత్సవము ౨౦ తీరు ౪ ౧౨ తేదీ మంగళవారం ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యదర్శులగు శ్రీయుత పండిత సురవరము ప్రతాపరెడ్డి బి ఏ బి ఎల్ గారి అధ్యక్షతన జరుగును కాన సోదరసోదరీమణులెల్లరు పాల్గొనగలరని ప్రార్థన

ఇట్లు


నార యల్లారెడ్డి, కార్యదర్శి

ఎఱ గంగిరెడ్డి సహాయ కార్యదర్శి

౫-౫-౪౭ ఫ

[విశేషము]

ఆంధ్రజనసంఘ కార్యదర్శియగు మందుముల రామచంద్రరావుగారు జిజ్ఞాసంఘము సాంకేతించుటకు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు దృష్టిలో తలిచిన స్థలముని తెలియుచున్నది



గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ వైశాఖ బ॥ ౧౩

సోమవారము

కీ॥ శే॥ డాక్టరు అన్సారిగారు

డాక్టరు అన్సారిగారి మరణముతో ఉదారగుణుడును, [illegible]మూర్తియు, విఖ్యాతి వహించినవాడగు నొక మహాపురుషుడు, దేశమునంతయు శోకసాగరమున ముంచి భారతఖండస్వాతంత్ర్యోద్యమ రంగభూమినుండి అస్తమించినాడు

